మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను


సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :172 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 20-11-2024 పేజీలు :4 వెల : 2రూ

## మణిపూర్‌లో శాంతి పునరుద్ధరణకు జోక్యం చేసుకోవాలి..





**నమస్తే హైదరాబాద్ :** న్యూఢిల్లీ: మణిపూర్‌లో మళ్లీ హింసాత్మక ఘటనలు చేటుచేసుకోవడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. ఈశాన్య రాష్ట్రంలో శాంతి పునరుద్ధరణకు జోక్యం చేసుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కోరారు. ఈ మేరకు రాష్ట్రపతికి ఖర్గే లేఖ రాశారు. మణిపూర్‌లో శాంతిని పునరుద్ధరించడంలో కేంద్రం, బీజేపీ సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యాయని ఆయన ఆరోపించారు. గత ఏడాది మణిపూర్‌లో జాతుల ఘర్షణతో పెద్దఎత్తున హింసాకాండ చెలరేగినప్పటి నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ రాష్ట్రాంలో పర్యటించకపోవడాన్ని ప్రశ్నించారు. "మణిపూర్ గత 18 నెలలుగా ఆసాధారణ రీతిలో కల్లోల పరిస్థితిని ఎదుర్కొంటుండటంతో దేశం పెను విషాదాన్ని చవిచూస్తోంది. హింసాత్మక ఘటనల్లో మహిళలు, చిన్నారులు, అప్పుడే పుట్టిన శిశువులు సహా 300 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. లక్షలాది మంది నిరాశ్రయులై శరణార్థి శిబిరాల్లో బతుకులు వెళ్లదీస్తున్నారు. ప్రజల బాధలు వర్ణనానీతం" అని ఖర్గే రాష్ట్రపతికి రాసిన లేఖలో పేర్కొన్నారు. అంశాంతి కారణంగా మణిపూర్ ఆర్థిక పరిస్థితి దెబ్బతిందన్నారు. వ్యాపారాలు మూతపడ్డాయని, ఉపాధులు పోయాయని, ప్రొఫెషనల్స్ సొంత ఇళ్లు కూడా విడిచిపెట్టి వెళ్లిపోయారని, నిత్యావసరాలైన ఆహారం, మందుల కొరత ఎక్కువైందని, 2023 నుంచి జాతీయ రహదారులు దిగ్బంధం చేశారని, స్కూళ్లు, విద్యాసంస్థలు మూతపడ్డాయని, నిరాశ్రయులై శిబిరాల్లో తలదాచుకుంటున్న వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. మణిపూర్ ప్రజల మూగవేదన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడి ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై విశ్వాసం కోల్పోయి, సొంత గడ్డపైనే అభద్రతా భావంతో గడుపుతున్నారని తెలిపారు. ప్రధానమంత్రి కానీ, రాష్ట్ర ముఖ్యమంత్రి కానీ తన ప్రాణాలు, ఆస్తులు కాపాడతారనే నమ్మకాన్ని వారు కోల్పోయారని ఆ లేఖలో ఖర్గే రాష్ట్రపతి దృష్టికి తెచ్చారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మూడుసార్లు మణిపూర్‌లో పర్యటించారని, ప్రధాని మాత్రం ఆవైపు కన్నెత్తి కూడా చూడలేదని ఖర్గే పేర్కొన్నారు. "మణిపూర్ ప్రజల డిమాండ్ చేసినప్పటికీ 2023 మే నుంచి ఇంతవరకూ ఒక్కసారి కూడా ఆ రాష్ట్రంలో ప్రధానమంత్రి పర్యటించలేదు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత గత 18 నెలల్లో మూడుసార్లు పర్యటించారు. ఈ కాలంలో నేను కూడా మణిపూర్ వెళ్లాను. మణిపూర్ పర్యటనకు ప్రధాని ఎందుకు వెళ్లడం లేదో ఎవరికీ అర్థం కావడం లేదు" అని ఖర్గే అన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల నిష్క్రియాపరత్వం, ఉద్దేశపూర్వక జాప్యం వల్ల చట్టం నిర్వీర్యమై, మానవహక్కుల ఉల్లంఘన రాజ్యమేలుతుందని, ఇది జాతీయ భద్రతతో రాజీపడటం, దేశ ప్రజల ప్రాథమిక హక్కులను అణిచివేయడం అవుతుందని తాను, తమ పార్టీ బలంగా నమ్ముతున్నట్టు ఖర్గే పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 19వ నిబంధన ప్రకారం గౌరవంగా జీవనం సాగించే హక్కును కాలరాయడమే అవుతుందన్నారు. రాజ్యాంగ అనివార్యతల రీత్యా, రాజ్యాంగ 'కస్టోడియన్'గా తక్షణం మణిపూర్ ప్రజల ప్రాణాలు, ఆస్తుల పరిరక్షణకు జోక్యం చేసుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆయన కోరారు. మీ జోక్యంతో మణిపూర్ ప్రజలు తిరిగి తమ ఇళ్లలో పూర్తి భద్రత, గౌరవప్రదమైన జీవనం సాగిస్తారని తాను బలంగా నమ్ముతున్నట్టు ఆ లేఖలో ఖర్గే పేర్కొన్నారు.

## సీఎం రేవంత్ సవాల్



**నమస్తే హైదరాబాద్ :** వరంగల్: తెలంగాణ గడ్డపై సూర్య, చంద్రులు ఉన్నంత వరకూ ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలు, ఆడబిడ్డలకు సంక్షేమ పథకాలు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే తాను టీపీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా ఎన్నిక అయ్యానని రేవంత్ రెడ్డి చెప్పారు. మీరు భుజాల మీద మోయబట్టే మేమంతా ఇవాళ వివిధ హోదాల్లో ఉన్నామని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకే ఆడబిడ్డల రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీపై ఉంది. 2014 నుంచి 2019 వరకూ బీఆర్ఎస్ మంత్రివర్గంలో ఒక్క మహిళా మంత్రిగా లేరని ఆయన చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ మహిళలు ఇచ్చిన తీర్పుతో మ్నొదటి మంత్రివర్గంలోనే కొండా సురేఖ, సీతక్కకు మంత్రులుగా అవకాశం కల్పించామని సీఎం చెప్పుకొచ్చారు. ఈ ఓరుగల్లు ఆడబిడ్డలకే మంత్రివర్గంలో ప్రముఖస్థానం ఇచ్చి నేటి సభా నిర్వహణ కార్యక్రమాన్ని సైతం వారి చేతుల్లోనే పెట్టామని రేవంత్ తెలిపారు. ఇదే కాకుండా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కడియం కావ్యను పార్లమెంట్‌కు పంపించామని ఆయన చెప్పారు. ఆమె తెలంగాణ సమస్యలపై పార్లమెంట్‌లో గళం విప్పుతోందని అన్నారు. పాలకుర్తిలో ఓ రాక్షసుడు రాజ్యమేలుతుంటే యశస్విని రెడ్డి అనే సోదరి ఆ రాక్షసుడిని ఎన్నికల్లో ఓడించి పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ చీఫ్

2లో

## చర్చకు సిద్ధం.



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: నాంపల్లి బిజెపి పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన సంబరాలపై ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. మెజార్టీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని చెబుతున్నారంటూ విమర్శించారు. ముచ్చర్లలో గత ప్రభుత్వం 14 వేల ఎకరాలు భూసేకరణ చేశారు. ఆ భూములు పోగొట్టుకున్న రైతులు కూలీలుగా మారారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఫార్మా సిటీ రద్దు చేసి.. రైతులకు తిరిగి భూమి ఇస్తామని చెప్పారు. ఫోర్త్ సిటీ పేరుతో 14 వేల ఎకరాలకు తోడుగా మరో 16 వేలు సేకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. రియల్ ఎస్టేట్ పేరుతో రైతుల భూములు లాక్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కొడంగల్ లో రైతులు భూమి ఇవ్వలేమని కాళ్ళు మొక్కినా బెదిరించి సెకరించే ప్రయత్నం చేస్తున్నారు. స్వయంగా కలెక్టర్ నాపై దాడి జరగలేదని చెప్పారు. లగచర్ల చుట్టూ పక్కల గ్రామాలకు మాత్రమే సమస్య కాదు.. ప్రతీ రైతు రేపటి రోజున మాకు సమస్య వస్తుందని భయపడుతున్నారు. రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. రైతులు నక్సలైట్లు కాదు.. వేరే వాళ్ళ భూములు అడగడం లేదు.. రేవంత్ రెడ్డిది మా కొడంగల్ కాకపోయినా గెలిపిస్తే మమల్ని హింసిస్తున్నారని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశాం.. కానీ రేవంత్ లా ప్రజలను ఇంతగా ఎవరు హింసించలేదు. మూసీ పక్కన ఉన్న భూములను లాక్కొని.. కార్పొరేట్ కంపెనీలకు ఇచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారు. ఒక వైపు హైడ్రా కూల్చివేతలు.. మరోవైపు లగచర్లలాంటి ఘటనలు జరుగుతుండగా ఇంకోవైపు ప్రభుత్వం సంబరాలు చేసుకుంటున్నారు. రేవంత్ ! నీ స్థాయి ఎంత ? మహారాష్ట్ర వెళ్లి ప్రధానిపై ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నావు. ప్రజాక్షేత్రంలో ఒకలా . ! ఢిల్లీ వెళ్లి మోడీని కలిసినప్పుడు మరోలా వ్యవహరిస్తున్నావు. ఏ వర్గాన్ని వదలకుండా అన్ని వర్గాల ప్రజలను రేవంత్ మోసం చేశాడు.

## సీఎం రేవంత్‌పై హరీష్‌రావు ధ్వజం



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు జరపాల్సింది విజయోత్సవాలు కాదు.. అపజయోత్సవాలు జరపాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శలు చేశారు. అన్ని వర్గాలను సక్సెస్ ఫుల్‌గా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ వేదికగా అన్ని వర్గాల ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వరంగల్ డిక్లరేషన్, మహిళలకు ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలు చేయాలని కోరారు. పది నెలల్లో రాష్ట్రాన్ని పదేళ్ల వెనక్కి తీసుకువెళ్లారని ఆరోపించారు. ఇవాళ(మంగళవారం) కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి పై మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజమెత్తారు. ఎవరనుకున్నారు ఇట్లవున్నానని.. ఎవరునుకున్నారు ఇట్లవున్నానని' ప్రజాకవి కాళోజీ నినదించినట్లు కాంగ్రెస్ చేతిలో ప్రజలు దగా పడ్డారు. రైతులు దారుణంగా మోసపోయారు. ఆ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు, అపజయాలను కప్పిపుచ్చుకునేందుకు వరంగల్ వేదికగా విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు. ఏం సాధించారని సంబురాలు

2లో

## ఢిల్లీకి మూటలు మోయడానికే మూసీ సుందరీకరణ..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: ఢిల్లీకి మూటలు మో యడానికే కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ సుందరీకరణ ఎత్తుకుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డిఆరోపించారు. సోమవారం మన్నెగూడకు వచ్చిన ఆయన పార్టీ అధికార ప్రతినిధులు ఎన్‌వీ సుభాష్, రాణిరుద్రమ, బండారు విజయలక్ష్మి, సునితతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మూసీ నిద్రపై పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు చేస్తున్న ఆరోపణలను వారు ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూసీ ప్రక్షాలనకు బీజేపీ వ్యతిరేకం కాదని అన్నారు. ఇన్ని రోజులు లేని ప్రేమ ఇప్పుడే ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. ఢిల్లీ కి మూటలు మోయడానికి కాదా అని ప్రశ్నించారు. మూసీనదిలోకి మురుగునీరు రాకుండా మీరు చేసే ప్రణాళిక ఏమిటి, ఎన్ని ఎస్టీపీలు కట్టారు. ముందుగా అది తేల్చి సుందరీకరణ చేయాలన్నారు. 53 కిలోమీటర్లకు సుందరీకరణకు 1లక్ష 50వేల కోట్లు ఎలా ఖర్చు అవుతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడైన మూసీ ప్రజల సమస్యలు తెలుసుకున్నారా అని అడిగారు.

## రేవంత్ సర్కార్‌కి ప్రశ్నలు సంధించిన కేటీఆర్



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, నవంబర్ 19: వికారాబాద్ జిల్లాలోని లగచర్లలో జిల్లా కలెక్టర్‌పై దాడి ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ దాడి ఘటనకు సంబంధించి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు.

2లో

# సీఎం రేవంత్ సవాల్

సెక్రటరీ కూడా ఆడబిడ్డనే అని ఆయన తెలిపారు. అనేక మంది మహిళా అధికారులు పలు జిల్లాలకు కలెక్టర్లుగా ఉన్నారని వెల్లడించారు. వరంగల్ కార్పొరేషన్ మేయర్‌గా కూడా ఓ మహిళలే ఉందని సీఎం చెప్పుకొచ్చారు. వారి రుణం ఇంకా తీర్చుకోవాల్సిన అవసరం ఉందని ప్రజాపాలన విజయోత్సవ సభలో రేవంత్ రెడ్డి చెప్పారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. “ తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేలా బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తే జైల్లో పెడతాం. తెలంగాణలో కేసీఆర్ తాగుబోతుల సంఘాన్ని తయారు చేశారు. ఫుల్, ఆఫ్‌కు కేసీఆర్ బ్రాండ్ అంబాసిడర్. ప్రజలను మత్తుకు బానిసలుగా చేసి అధికారం చెలాయించారు. బీఆర్ఎస్ అధికారం దిగిపోతే కేసీఆర్, కుటుంబ సభ్యుల ఉద్యోగాల ఊడాయి తప్ప.. రాష్ట్రానికి ఏం కాలేదు. కేసీఆర్.. హాయిగా మీరు ఫామ్ హౌస్‌లో పడుకోండి. అవసరమైతే అక్కడే వైన్ షాప్ ఏర్పాటు చేయిస్తా. మీ ఉద్యోగాలు పోయాయి కాబట్టి రైతులకు రుణమాఫీ జరుగుతోంది. ఇంకా కొంతమందికి సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరగలేదు. కచ్చితంగా చేసి తీరుతాం. అభివృద్ధిపై చర్చకు బిర్లా–రంగాలు సిద్ధమా..? రైతు రుణమాఫీ చేస్తే అభినందించాల్సిందిపోయి విమర్శిస్తున్నారు. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అనలేదా?. ఆయన ఏం చెప్పాలనుకుంటున్నారో అసెంబ్లీకి వచ్చి చెప్పాలి. నువ్వు ఎప్పుడంటే అప్పుడు అసెంబ్లీ పెట్టిస్తా. కేసీఆర్ ప్రజల్లోకి వచ్చి మాట్లాడాలి. ఆయన రాకుండా ఇద్దరు చిల్లరగాళ్లను పంపుతున్నారు. ఆఖరి రక్తపు బొట్టు వరకూ ప్రజల కోసం పనిచేస్తా. తెలంగాణలో కేసీఆర్ మొక్కను మళ్లీ మొలవనివ్వను. దమ్ముంటే అసెంబ్లీకి రా.. చర్చిద్దాం.

# సీఎం రేవంత్‌పై హరీష్‌రావు ధ్వజం

జరుపుకుంటున్నారు రేవంత్ రెడ్డి. ఇదే వరంగల్ వేదికగా ఇచ్చిన రైతు డిక్లరేషన్‌కు ఏడాది అయినా అతీగతీ లేదు. డిక్లరేషన్‌లో చెప్పిన మొట్ట మొదటి హామీ రూ. 2లక్షల రుణమాఫీ ఇంకా పూర్తి చేయలేదు. రైతులు, కౌలు రైతులకు ఇస్తామన్న రూ.15వేల భరోసా దిక్కులేదు. ఉపాధి హామీ రైతు కూలీలకు ఏడాదికి ఇస్తాన్న రూ.12వేలు ఇవ్వనేలేదు. పది రకాల పంటలకు ఇస్తామన్న బోనస్ బోగస్ చేశారు. ఆనాడు మీరు ఇచ్చిన 9 హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయలేదు. ఇందుకేనా మీ వరంగల్ విజయోత్సవ సభ రేవంత్ రెడ్డి. మీ పది నెలల పాలనలో రాష్ట్రాభివృద్ధి పదేళ్ల వెనక్కి వెళ్లింది” అని హరీష్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు.

## రేవంత్ సర్కార్‌కి ప్రశ్నలు సంధించిన కేటీఆర్

అతడి ప్రధాన అనుచరుడు సురేశ్ కోసం పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. అయినా.. అతడి ఆచూకీ మాత్రం తెలియ రాలేదు.అలాంటి వేళ అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు తీవ్ర స్థాయిలో వాడి వేడిగా జరుగుతున్నాయి. దీంతో లగచర్లలో ఏం జరిగిందంటూ అసలు వాస్తవాలు తెలుసుకునే పనిలో ప్రతిపక్ష పార్టీలు నిమగ్నమైనాయి. అందుకోసం ఆయా పార్టీల నేతలు.. ఆ గ్రామంలోకి వెళ్లేందుకు యత్నిస్తున్నారు.అయితే వారిని లగచర్ల గ్రామ పరిసర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టింది. అందులోభాగంగా భారీగా పోలీసులను మోహరించింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా మంగళవారం స్పందించారు. ఆ క్రమంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఆయన పలు ప్రశ్నలు సంధించారు.

## ఫణిగిరి రామాలయంలో బోరు వేయించిన ఎర్ర యాదగిరి సావిత్రి దంపతులు



నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 19) నాగారం మండల పరిధిలోని ఫణిగిరి రామాలయంలో మంగళవారం ఎర్ర యాదగిరి సావిత్రి దంపతులు మంచినీటి సౌకర్యార్థం 50వేల రూపాయలతో బోరు వేయించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కురేశం సంతోష్ కుమార్ ఆచార్యులు , దేవాదాయ శాఖ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్, ఆలయ %జు.ా% శ్రీనివాస్ రెడ్డి, ఆలయ డైరెక్టర్లు, కల్లెట్లపల్లి సోమయ్య , శంకరయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎర్ర నరేష్, గ్రామ పెద్దలు పానుగంటి నరసింహారెడ్డి, కసిరెడ్డి రామి రెడ్డి, పెండం వేణుకుమార్, కల్లెట్లపల్లి వెంకన్న, విశాఖ వెంకట్ రెడ్డి, జంపాల రవి, నరసింహచారి, రవీందర్ రెడ్డి, కల్లెట్లపల్లి రమేష్, బత్తుల కరుణాకర్, ఎర్ర అశోక్ నంద, ఎర్ర బాబు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని స్వామి వారి అనుగ్రహంతో విజయవంతం చేయడం జరిగింది.



# ప్రభుత్వ హాస్పిటల్స్ బలోపేతం చేయాలి

- **ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడీని అరికట్టాలి**
- **పిఓడబ్ల్యు - పివైఎల్ - పీడీఎస్యు డిమాండ్**



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 19: ప్రైవేట్,కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ హాస్పిటల్స్ బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పీడీఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మారసాని చంద్రకళ, కొత్తపల్లి రేణుక లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కామ్రేడ్ విక్రమ్ భవన్ లో ప్రభుత్వ హాస్పిటల్స్ నూ బలోపేతం చేయుటకు, ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడీని అరికట్టేందుకు పి.వై.ఎల్, పి.ఓ.డబ్ల్యు రాష్ట్రవ్యాప్తంగా దశలవారీ ఉద్యమానికి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మారసాని చంద్రకళ, కొత్తపల్లి రేణుకలు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్స్లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని వారు అన్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. టెస్టుల పేరుతో, మందుల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని, అలాగే హెల్త్ ఇన్సూరెన్స్ లో అవకతవకలు జరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అన్నారు. డయాగ్నొస్టిక్ సెంటర్లపై మెడికల్ మాఫియాపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని కోరారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఖాళీగా ఉన్న డాక్టర్స్, నర్సులు, ల్యాబ్ టెక్నిషియన్స్ పోస్టులు భర్తీ చేయాలి అన్నారు.హాస్పిటల్స్ లో అన్నిరకాల వైద్య పరీక్షల సౌకర్యం కల్పించాలి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ నూ కలక్టర్ గారు ఎన్ని సార్లు సందర్శించిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా హాస్పిటల్ లో సౌకర్యాలు,సిబ్బంది పనితీరు ఉంది అన్నారు. దీని వలన ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు.తక్షణమే హాస్పిటల్స్ లలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి అన్నారు. ప్రాథమిక, ఏరియా హాస్పిటల్స్లో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలి. ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేసి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడీని అరికట్టేందుకు పి.వై.ఎల్, పి.ఓ.డబ్ల్యు రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి సంతోషి మాత, జిల్లా నాయకులు ఐతరాజు పద్మ, కట్ట కల్పన,రేణుక, పివైఎల్ నాయకులు జాన్ సుందర్,రమేష్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ ల నిర్మాణము కోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలి

### కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ని కోరిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్) సబ్ స్టేషన్ ల నిర్మాణము కోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ హెచ్ఎండిఏ కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.మంగళవారం అమీర్ పెట్ లోని హెచ్ఎండిఏ కార్యాలయంలో కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ను మర్యాదపూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు పలు అభివృద్ధి పనులపై పీఏసీ చైర్మన్, ఆరెకపూడి గాంధీ చర్చించారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మయూరి నగర్, నల్లగండ్ల హుడా కాలనీలలో ప్రజా సౌకర్యార్థం కాలనీల సౌకర్యాల కోసం కేటాయించిన స్థలంలో సబ్ స్టేషన్ ల నిర్మాణం కోసం ఒక ఎకరం స్థలం కేటాయించాలని అనుమతి ఇవ్వాలని,సబ్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ కోరారు.అతి పెద్ద కాలనీలు ఆయిన మయూరి నగర్, నల్లగండ్ల హుడా కాలనీలలో 1 ఎకరం స్థలం కెటయించేలా చర్యలు తీసుకోవాలని , అట్టి స్తలంలో సబ్ స్టేషన్ నిర్మించుకోవడానికి ఎంతగానో తోడ్పడతుంది అని పెద్ద కాలనీ లు కావడం వలన నిత్యం కరెంట్ అంతరాయం ఏర్పడుతుంది అని కాలనీ వాసులకు, పక్క కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని, ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ అందించాలంటే ఆ ప్రాంతంలో సబ్ స్టేషన్ల నిర్మాణము అవసరం ఎంతగానో ఉంది అని , సబ్ స్టేషన్ నిర్మాణము వలన ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని ,ప్రజలకు సాంత్వన చేకూరుతుంది, ప్రజా అవసరాల దృష్ట్యా స్థలం కెటయించాలని, కెటయించిన వెంటనే పనులు చేపట్టి సబ్ స్టేషన్ నిర్మాణము చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చైర్మన్ గాంధీ తెలిపారు. హెచ్ఎండిఏ సర్ఫరాజ్ అహ్మద్ సానుకూలంగా స్పందించారు.

## మాలల సింహగర్జన సభ కరపత్రం ఆవిష్కరణ

నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 19) డిసెంబర్ 1న హైదరాబాదులో పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించే మాలల సింహగర్జన సభ కరపత్రాన్ని మాల మహానాడు సూర్యాపేట జిల్లా కో కన్వీనర్ గంట యాకోబు మరియు నాగారం మండల మాల మహానాడు మండల అధ్యక్షులు పెరమళ్ళ జాన్ వెస్లీ మంగళవారం నాగారం మండలం నాగారం బంగ్లా చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ డిసెంబరు 1న హైదరాబాదులో జరిగే భారీ బహిరంగ సభకు అత్యధికంగా తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ చింతపల్లి శేఖర్, తిరుమలగిరి మండల అధ్యక్షులు గంట సందీప్, తిరుమలగిరి మున్సిపాలిటీ అధ్యక్షులు గంట లక్ష్మణ్, మాల మహానాడు నాయకులు మద్దెల ప్రభుదాస్, నాగారం మండల ఉపాధ్యక్షులు వంపు అమృతం.



పనిగిరి గ్రామ శాఖ అధ్యక్షులు గోరంట్ల లక్ష్మయ్య, నాగారం ప్రధాన కార్యదర్శి ఎలుక కృష్ణ, జక్కుల రాజు, నాగారం మండలం నాయకులు ఏరు ఏసేపు, ముల్క కమలాకర్, బూర్గుల ఎల్లయ్య, గొడిశాల అనిల్, మెట్టు వెంకన్న, ప్రసాద్, నీరుడు జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు

ఘట్కేసర్ 19 నవంబర్ (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ లో అంబేద్కర్ చౌరస్తా వద్ద, ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మంత్రి, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ 107వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, బి బ్లాక్ అద్యక్షుడు వేముల మహేష్ గౌడ్ మరియు ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, హాజరై ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇందిరాగాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశంలో పేద బడుగు వర్గాలకు ఎన్నో సేవలందించారు. వాటిలో ఇళ్ల స్థలాలు గాని, భూములు గాని పేదలకు లబ్ధి చేకూర్చారు. వాటి ద్వారా పేద ప్రజలు ఎంతో లబ్ధి పొందారని. పేద బడుగు వర్గాలకు న్యాయం చేకూరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందని, అలాంటి మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 107 వ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్రే రాజేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సగ్గు అనిత, ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, గడ్డి అన్నారం మార్కెట్ సభ్యులు సిహెచ్ మచ్చందర్ రెడ్డి, గణపురం మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, కౌన్సిలర్ కడపొల్ల మల్లేష్, కొంతం అంజి రెడ్డి, మెరుగు నరేష్ గౌడ్, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇటికాల కృష్ణారెడ్డి, ఘట్కేసర్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రఫీయుద్దీన్, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్, ఖయ్యూం, తోక మల్లేష్, మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జండా గుర్తుపై ఓటేసి గెలిపించాలి





ఘట్కేసర్ నవంబర్ 19 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఎన్నికల ప్రచారానికి ముఖ్య అతిథిగా డివిజనల్ ప్రెసిడెంట్ ఖాజా బాబా ఘట్కేసర్ డివిజన్ బ్రాంచ్ కి విచ్చేసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేలో పెండింగ్ లో ఉన్న ఎనిమిదవ వేతన కమిషన్ వెంటనే అమలు చేయాలని, రైల్వేలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, కార్మికుల అధిక భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. సేఫ్ కేటగిరిలో పనిచేస్తున్న అన్ని డిపార్ట్మెంట్లకు రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ట్రాక్ మెన్ 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు, ముఖ్యంగా రైల్వే యూనియన్ ఎన్నికల్లో యూనియన్ జండా గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రము లో బ్రాంచ్ సెక్రెటరి బోల్లెపల్లి శ్రీనివాస్, ట్రెజరర ఏ.ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ సెక్రటరీ బి హరికృష్ణ, అన్నపూర్ణ ఏ.శ్రీనివాస్, యూత్ కన్వీన హనుమాన్ కుమార్ ఎం వేణు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన ఏకశిలా నగర్ ప్లాట్ ఓనర్స్



ఘట్కేసర్ నవంబర్ 17 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ పరిధి కొర్రెముల ఏకశిలా ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొర్రెముల రెవెన్యూ పరిధి సర్వే నెంబర్లు 739 నుంచి 749 వరకు 140 ఎకరాల భూమిలో 1985లో వెంచర్ చేశారని తెలిపారు. 2006లో బిల్డర్ వెంకటేశ్ తప్పుడు పత్రాలు సృష్టించి పాస్ పుస్తకాలు పొందాడని ఆరోపించారు. తమ ఫ్లాట్‌లో ఇంటి నిర్మాణం చేపడుతుంటే రౌడీలను పెట్టి కొట్టిస్తున్నారని, మమ్ములను భయభ్రాంతులకు గురి చేస్తున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు, కోర్టులో మేమే గెలిచాము ఐకమత్యంతో ఉండి ఏకశిలా నగర్ అసోసియేషన్ సభ్యులు వారి స్థలాలలో ఇల్లు కట్టుకోవడానికి మూకుమ్మడిగా పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఏకశిలా అసోసియేషన్ అధ్యక్షులు మాణిక్యాలరావు, కార్యవర్గ సభ్యులు శివారెడ్డి, ముత్తారెడ్డి , శ్రీనివాసచారి, మాటూరు రవి, ధర్మేందర్, బాలరాజు, ఐలయ్య, వెంకటేష్, ఈశ్వర్, వెంకటేష్ నాయుడు, సోముల నాయక్, ప్లాట్ ఓనర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# కూతురు మోసం చేసిందని రోడ్ ఎక్కిన తల్లిదండ్రులు



మేడిపల్లి నవంబర్ 19 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, మల్కాజ్గిరి ప్రాంతానికి చెందిన వృద్ధ దంపతులు పత్తి మల్లయ్య పత్తి శివమ్మ తిరుపతికి వెళుతున్నామని తమ వద్ద ఉన్న 30 తులాల బంగారాన్ని తన సొంత కూతురికి ఇంట్లో పెట్టుకోమని చెప్పి తిరుపతికి వెళ్లి వచ్చేసరికి, తన కూతురు తనకి బంగారం ఇవ్వలేదని, తనకి ఏలాంటి సంబంధం లేదని చెప్పిందని, తమకు న్యాయం చేయాలంటూ జాతీయ వినియోగదారుల మరియు మానవ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ మొహమ్మద్ సహిర భాను ని మేడిపల్లి లోని తన ఆఫీస్ వద్దకు వచ్చి తమ కూతురు అన్యాయం చేసిందని, చంపుతానని బెదిరిస్తుందని, తమకు న్యాయం చేయాలని వినతి పత్రం సమర్పించుకున్నారు. సహిర బాను మాట్లాడుతూ వృద్ధ దంపతులకు న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు

# వెంకటపురంలోని కృంగిన బ్రిడ్జిని పరిశీలించిన కొండల్ రెడ్డి



పోచారం నవంబర్ 19 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం పోచారం మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ లో కృంగిన బ్రిడ్జిని పరిశీలించిన పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. కొండల్ రెడ్డి మాట్లాడుతూ బ్రిడ్జ్ క్రుంగిన కారణంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా సైన్ బోర్డులు చెట్లు పెట్టడం జరిగిందని, అతి త్వరలో మరమ్మత్తులు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వీర రెడ్డి, ఏయ్ మహిపాల్, నాయకులు నిరుడి శ్రీనివాస్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కడిపికొండ లో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



కాజీపేట నవంబర్ 19 నమస్తే హైదరాబాద్ కడిపికొండ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్కూరి రమేష్ ఆధ్వర్యంలో స్వర్గీయ భారత మాజీ ప్రధాని ఉక్కు మహిళా శ్రీమతి ఇందిరా గాంధీ 107వ జయంతి సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి. మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్మెట్ట వెంకటరమణా గౌడ్. 45 డివిజన్ అధ్యక్షుడు సట్ల సదానందం గౌడ్. మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామ్. 44వ డివిజన్ అధ్యక్షులు రాజరాపు స్వామి. శీలం రమేష్. కుమార్. నర్మెట సుధాకర్ గౌడ్. నాగపూరి రాజయ్య. నర్మెట వేణుగోపాల్. దా.మేరుప్పుల కోటేశ్వర్. రుద్రోజు సంపత్ ఆకారపు శివాజీ బాస్కెరవి కట్కూరి రేవంత్ కంకణాల సాయిప్రేమ్ రెడ్డి బత్తిని విజ్జగిరి నూటెంకి సతీష్ నాయిని యాదగిరి %ణతీ% శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ జన్మదిన వేడుకలు



నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 19) నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లాలో భారత మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకట భిక్షం, జాజుల వీరయ్య, మంగదుడ్ల దశరథ, ఈదుల రమేష్ చంద్ర, భయ్యం వెంకన్న, పాల్వాయి పరశురాములు, యాకూబ్, సైదులు, చంద్రశేఖర్,ఉపేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాలి - డి.విజయరామరాజు మహారాజ్



నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 19) ప్రజలకు కావాల్సిన విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని డీఎస్పీ పార్టీ జిల్లా నాయకులు డి. విజయరామరాజు మహారాజ్ అన్నారు. మంగళవారం ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధినాయకులు డాక్టర్ విశారదన్ మహారాజు ఆదేశానుసారం నాగారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఆర్.ఐ .నాగరాజు కి విద్య, వైద్యం, ఉపాధి ,భూమి ,ఇల్లు అనే ఐదు అంశాలను వివరించి ,ఈ ఐదు డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలియజేస్తూ నాగారం మండల కన్వీనర్ చిప్పలపల్లి నాగార్జున మహారాజ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కో-కన్వీనర్ పేరాల పెద్ద శ్రీనివాస్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు పైనుండి కింద పడ్డ గీత కార్మికునికి గాయాలు



గుండాల (నమస్తే హైదరాబాద్ ):యాదాద్రి జిల్లా గుండాల మండలం పెద్ద పడిశాల గ్రామానికి చెందిన పోనగాని మహేష్ గౌడ్ అనే గీత కార్మికుడు వృత్తిలో భాగంగా మంగళవారం ఉదయం తాడిచెట్టు ఎక్కి కల్లుగీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడగా కాలు విరిగి గాయాలయ్యాయి. గమనించిన సహచర తోటి గీత కార్మికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధితునికి ప్రభుత్వం అండగా నిలిచి గీత కార్మికునికి ఆర్థిక సాయం అందజేయాలని తోటి గీత కార్మికులు కోరారు. ఈ సందర్భంగా తోటి గీత కార్మికులు మాట్లాడుతూ. పోనగాని మహేష్ గౌడ్ చాలా పేద కుటుంబం రోజు తాడిచెట్టు ఎక్కి కల్లు గీసి అమ్ముతనే జీవనోపాధి అలాంటి గీత కార్మికునికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆదుకోవాలని గీత కార్మికులు డిమాండ్ చేశారు .

# పోచారం మున్సిపల్ పరిధిలో, నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

ఘట్కేసర్ 19 నవంబర్ (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ పరిధిలో బుధవారం రోజున విద్యుత్ అంతరాయం ఉందని అసిస్టెంట్ ఇంజనీర్ వి. ప్రదీప్ కుమార్ తెలిపారు. 20 నవంబర్ 2024 రోజున ఉదయం 11:00 నుండి సాయంత్రం 12.00 గంటల వరకు 11కె.వి నిర్వహణ డిటిఆర్ నిర్వహణ మరియు చెట్ల కత్తిరింపు పనులు కారణంగా 11 కె.వి. జోడిమెట్ల ఫీడర్లో 33/11 కె.వి. పోచారం సబ్ స్టేషన్ కవర్ చేయబడిన విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, అన్నానగర్, డాక్టర్స్ కాలనీ, జోడిమెట్ల ఎక్స్ రోడ్, అరుంధతి కాలనీ, హుడా కార్తికేయ, కాకతీయ నగర్, స్వర్ణగిరి కాలనీ, వైష్ణవి కాలనీ మరియు చౌదరిగూడ గ్రామాలు.మధ్యాహ్నం 12:00 గంటల నుండి 1:00 వరకు 11కె.వి. పోచారం గ్రామ ఫీడర్ నుండి 33/11కె.వి. పోచారం సబ్ స్టేషన్ కవర్ చేయబడిన విద్యుత్తు అంతరాయ ప్రాంతాలు, పోచారం గ్రామం, డాక్టర్స్ కాలనీ, విజయ సాయి ఎన్ క్లేవ్ ప్రాంతాలు. ఈ విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించగలరు.

# దోపిడీ వ్యవస్థను రూపుమాపడమే సిపిఎం ఏకైక లక్ష్యం

దేవరుప్పల (నమస్తే హైదరాబాద్): దేశంలో దోపిడి వ్యవస్థ రూపుమాపడమే సిపిఎం పార్టీ ఏకైక లక్ష్యమని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు. మంగళవారం దేవరుప్పుల మండలంలో సింగరాజు పల్లి లో సిపిఎం ఐదవ మండల మహాసభకు రెడ్డి రాజుల నారాయణ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా. కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశంలో పేదవాడి శ్రమ దోపిడీ జరుగుతుందని శ్రమకు తగ్గ ఫలితం దక్కేవరకు సిపిఎం ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. శ్ర మకు దగ్గ వేతనం దక్కాలంటే అసంఘటిత కార్మికులంతా సంఘటితంగా ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని కోరారు. దేశంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం బడా పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ ప్రజాసంక్షేమాన్ని ఎప్పుడో మరిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారుగా సంవత్సరం గడుస్తున్న పేదవాడి ఆశలు ఆకాంక్షల దగ్గ కృషి చేయకుండా ప్రభుత్వం మాటలతో కాలమెల్లదిస్తుందన్నారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని రేషన్ కార్డులు వితంతు పెన్షన్స్ కొరకు ప్రజలు ఎదురు చూస్తున్నారని , అర్హులైన పేదలందరికీ ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇండ్లు వెంటనే నిర్మించి ఇవ్వాలని వారు అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక విషయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. గ్రామాలలో ఏరు లై పారుతున్న మద్యంపై ఉన్న శ్రద్ధ ప్రజలపై ప్రభుత్వానికి పట్టింపు లేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, మునిగల రమేష్, చిట్యాల సోమన్న, మాసంపల్లి నాగయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దా సగాని సుమ, సిఐటియు నాయకులు బత్తిని వెంకన్న, బసవ రామచంద్రం, వెంకట్ రెడ్డి, చింత మైషయ, కొప్పుల ఉప్పలయ్య, ఐలపురం నరసమ్మ, గడ్డం యాదగిరి, పయ్యావుల బిక్షపతి, రాపాక రంగయ్య యాదిరెడ్డి మాధవరెడ్డి అయోధ్య తదితరులు పాల్గొన్నారు.





# అలా చేస్తే చర్యలు తప్పవు.. రంగనాథ్ హెచ్చరిక



సంగారెడ్డి జిల్లా, నవంబర్ 19: రాష్ట్రంలో చెరువులు కబ్జాలకు గురైన ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటిస్తున్నారు. తాజాగా సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం హైడ్రా కమిషనర్ పర్యటించారు. అమీన్ పూర్ పెద్ద చెరువు, శంభునికుంట, పద్మావతి నగర్ కాలనీ, వెంకటరమణ కాలనీల వాసుల ఫిర్యాదు మేరకు కమిషనర్ అమరీన్‌పూర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ.. పెద్ద చెరువు ముంపు బాధితుల ఫిర్యాదు మేరకు చెరువును పరిశీలించామన్నారు. చెరువు విస్తీర్ణం 99 ఎకరాలు ఉందని, చెరువు అలుగులు, తూములు మూసివేయడంతో నీరు వచ్చి చేరి చాలా మంది ప్లాట్లు మునిగిపోయాయని ఫిర్యాదు అందిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక టీం ఏర్పాటు చేసి సమస్య పరిష్కారం చేస్తామన్నారు. పద్మావతి నగర్ కాలనీలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే రాంభూపాల్ రెడ్డి కబ్జాపై ఫిర్యాదు వచ్చిందని.. సర్వే చేయించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు. హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీలో పార్కు కబ్జా అయినట్లు తెలిసిందన్నారు. శంభునికుంట చెరువు రెండు భాగాలుగా విభజించబడిందని ఎఫ్‌టీఎల్‌లో భవనాలు నిర్మించారని, వీటిపై ఎన్‌జీటీలో కేసులున్నాయని.. దీనిపై కూలంకుశంగా పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. వెంకటరమణ కాలనీలో గోల్డెన్ కీ వారు పార్కు స్థలాలను కబ్జా చేశారని హైడ్రా అధికారులు గుర్తించారని.. వాటిని పరిశీలించి పార్కులు, ఓపెన్ స్థలం కబ్జా అయినట్లు నిర్ధారణ అయితే హైడ్రా పరంగా తప్పకుండా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. హైడ్రా ప్రధాన ఉద్దేశ్యం చెరువుల పునరుద్ధరణ, రోడ్లను, పార్కులను ఆక్రమించకుండా చర్యలు తీసుకోవడమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తేల్చిచెప్పారు.

# నాలుక తేడాగా ఉంటే ప్రమాదకరమేనట..



జిహ్వాకో రుచి, పుర్రెకో బుద్ధి అంటారు పెద్దలు.. అంటే ఎవరి రుచి వారిదేనన్నమాట.. వాస్తవానికి.. ఆహారం లేకుండా మన జీవితం ఎక్కువ కాలం ఉండదు.. కానీ ప్రతి ఒక్కరూ సజీవంగా ఉండటానికి ఆహారం తీసుకోరు.. బదులుగా వారు ఆహారంలో మంచి రుచిని కోరుకుంటారు.. దాని బాధ్యత మన నాలుకపై ఉంటుంది.. నాలుక రుచికి తగినట్లుగా ఆహారాన్ని తీసుకుంటారు.. మన నాలుక కోరుకున్న దాన్ని బట్టి ఆహార ఎంపికలు ఉంటాయి.. అయితే.. అకస్మాత్తుగా నాలుక రుచి మందగించినా.. లేకపోతే రుచి కోల్పోయినా.. ప్రమాదకరం ఎందుకంటే.. నాలుక రుచిని కోల్పోవడం అనేది అనేక తీవ్రమైన వ్యాధుల లక్షణం.. వాస్తవానికి, మనం అనారోగ్యంతో ఉన్నప్పుడు, మన నాలుక రుచి, రంగు కూడా మారుతుంది.. అందుకే వైద్యులు తరచుగా చికిత్స సమయంలో మన నాలుకను చూస్తారు. ఆ తర్వాత దానికి తగినట్లుగా చికిత్సను అందిస్తారు.అకస్మాత్తుగా నాలుక రుచి మారినప్పుడు ఎలాంటి వ్యాధులు సంక్రమించాయని అంచనా వేస్తారో తెలుసా..? తెలియకపోతే ఈ విషయాలను తెలుసుకోండి..

ఏయే వ్యాధులలో నాలుక రుచి మారుతుందంటే..

ఫ్లూ: ఎవరైనా ఫ్లూతో బాధపడుతున్నప్పుడు, నాలుక రుచి కోల్పోవచ్చు. ఇది సాధారణ శారీరక సమస్య, కానీ కొన్ని సందర్భాల్లో ఇది వ్యాధి లక్షణం కూడా కావచ్చు.

మధుమేహం: మధుమేహ రోగులు తరచుగా వారి నాలుక రుచిలో మార్పులను ఎదుర్కొంటారు. వారి రక్తంలో చక్కెర స్థితిని తెలుసుకోవడానికి ఇది చాలా ముఖ్యమైనది.

దంత సమస్యలు: దంత సమస్యలు కూడా నాలుక రుచిని ప్రభావితం చేస్తాయి. చిగురువాపు, కుహరం, నోటిని శుభ్రంగా ఉంచుకోకపోవడం వల్ల ఇలాంటి సమస్యలు తలెత్తడం సర్వసాధారణం.

నరాల సమస్యలు: పార్కిన్సన్స్ వ్యాధి, అల్జీమర్స్ లేదా మల్టిపుల్ స్క్లెరోసిస్ వంటి అనేక నాడీ సంబంధిత వ్యాధులు నాలుక రుచిలో మార్పులను కలిగిస్తాయి.

దగ్గు %-% జలుబు: దగ్గు, జలుబు సమయంలో, నాలుక రుచిని కోల్పోవచ్చు.. ఎందుకంటే ఇది ముక్కుకు అడ్డుపడటం వలన, మన రుచిని నిర్ణయించడానికి ముక్కు కూడా బాధ్యత వహిస్తుంది.

కోవిడ్19: కరోనా వైరస్ ఇన్‌ఫెక్షన్ ప్రపంచమంతటా వినాశనం కలిగించిన విషయం తెలిసిందే.. ఈ మహమ్మారి సోకిన చాలా మంది ప్రజలు నాలుక రుచిని కోల్పోయినట్లు తెలిపారు.. కోవిడ్-19 ముఖ్యమైన లక్షణాలలో ఇది ఒకటి..

# ఈ సింపుల్ చిట్కాలు పాటిస్తే చాలంతే..!



కాలం చెల్లిన పాత వాహనాల వల్ల కాలుష్యం ఎక్కువగా ఏర్పడుతున్న నేపథ్యంలో వాటిని ప్రభుత్వం నిషేధించింది. ప్రస్తుతం భారత్ స్టేజ్ 6 (బీఎస్ 6) ఫేజ్ 2 దశ మన దేశంలో నడుస్తోంది. వీటి నిబంధనలకు అనుగుణంగా కొత్త వాహనాలను విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో వాహనాల వినియోగదారులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. మీ వాహనం నుంచి కాలుష్యం తక్కువగా ఉందని నిర్ధారణ చేయడానికి వివిధ మార్గాలు ఉన్నాయి. వాహనాల యజమానులందరూ పొల్యూషన్ అండర్ కంట్రోల్ (పీయూసీ) సర్టిఫికెట్ కలిగి ఉండాలి. తద్వారా దీనివల్ల రోడ్లపై వాహనాన్ని చెక్కింగ్ చేసినప్పుడు జరిమానాల నుంచి తప్పించుకోవచ్చు. పర్యావరణానికి నష్టం లేకుండా వ్యవహరించే వీలుంటుంది. కింద తెలిపిన మరికొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదు. మీ వాహనాన్ని ఎప్పుడూ ఫిట్ గా ఉంచాలి. దాని కోసం నిరంతరం మెయింటినెన్స్ చేయాలి. తద్వారా కాలుష్యానికి కారణమయ్యే పదార్థాలు మీ వాహనం నుంచి విడుదల కావు. ముఖ్యంగా ఎగ్జాస్టులు, ఆయిల్ మార్పులు, ఎయిర్ ఫిల్టర్లను క్రమతప్పకుండా పరిశీలించాలి. అవసరమైన వాటిని మార్పులు చేయాలి. పీయూసీ సర్టిఫికెట్ ఉంటే ప్రయాణ సమయంలో ఎలాంటి ఆందోళన ఉండదు.వాహనంలో వినియోగించే పెట్రోలు లేదా డీజిల్ కూడా తక్కువ కాలుష్యాన్ని వెలువడటానికి ప్రధాన కారణంగా ఉంటుంది. సాధారణ ప్రామాణిక నాణ్యత కలిగిన ఇంధనం కంటే ప్రీమియం నాణ్యత ఇంధనాన్ని ఎంచుకోవడం చాలా అవసరం. అధిక ఆక్టేన్ స్థాయి, మెరుగైన లూబ్రిసిటీ ఉన్న ఇంధనానికి ఖర్చు ఎక్కువగానే అవుతుంది. కానీ పర్యావరణానికి మేలు జరుగుతుంది. మీరు డ్రైవింగ్ చేసే విధానంపై కూడా కాలుష్య స్థాయి ఆధార పడుతుంది. అన్ని చక్రాలపై పడుతున్న ఒత్తిడిని క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. తక్కువ టైర్ ప్రెజర్ కారణంగా ఎక్కువ ఇంధనం ఖర్చవుతుంది. తద్వారా ఎక్కువ కాలుష్యం విడుదల అవుతుంది. అలాగే మైలేజీ పడిపోతుంది. కారులో ఎయిర్ కండీషన్ సిస్టమ్ ను పొదుపుగా వినియోగించాలి. ప్రయాణంలో మీకు అవసరమైనప్పుడు మాత్రమే వేసుకోవాలి. తద్వారా మీ వాహనం నుంచి కాలుష్య ఉద్గారాలు చాలా తక్కువగా విడుదలవుతాయి. సాధారణంగా చలికాలంలో ఏసీని వాడరు. అదే సమయంలో హీటర్ ను వాడడం వల్ల ఎక్కువ కాలుష్యం విడుదల అవుతుంది. కార్ పూలింగ్ అనే విధానం కూడా కాలుష్యాన్ని తగ్గించడానికి ఉపయోగపడుతుంది. ఈ విధానంలో రోజూ తక్కువ సంఖ్యలో వాహనాలు రోడ్లపైకి వస్తాయి. ఒకే కారులో ఎక్కువమంది ప్రయాణం చేస్తారు. వంతుల వారీగా కార్లు బయటకు తీస్తారు. పెట్రోల్, డీజిల్ వాహనాలకు ప్రత్యామ్నాయంగా సీఎన్ జీ వాహనాలను వినియోగించాలి. అనేక కంపెనీలు కూడా సీఎన్ జీ వాహనాలను విడుదల చేస్తాయి. ఇవి కాలుష్యాన్ని తగ్గించడానికి ఎంతో దోహదపడతాయి. అలాగే ఎలక్ట్రిక్ వాహనాలు కూడా మరో మంచి ప్రత్యామ్నాయం.

# అప్పుడు రోహిత్ శర్మ, నేడు శాంసన్!



సరైన అవకాశం లేకుండానే అన్ లక్కీ క్రికెటర్ గా మారిన సంజూ శాంసన్.. దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్ లో రెండు సెంచరీలు బాది అద్భుత ప్రదర్శన చేశాడు. అదే సమయంలో గత 10 ఇన్నింగ్స్‌ల్లో విఫలమైన రోహిత్ శర్మపై అందరి దృష్టి ఉంది. సంజూ శాంసన్‌లా రోహిత్ మళ్లీ ఫామ్‌ను లోకి రాగలడని అందరూ అంటున్నారు.అయితే భారత జట్టులోని ఈ ఇద్దరు స్టార్ ప్లేయర్ల మధ్య ఒక విషయం సరిపోలుతోంది. ఈ ఇద్దరు ఆటగాళ్లు భారత జట్టుకు ఆడటం ప్రారంభించినప్పుడు ఉపయోగించిన జెర్సీ నంబర్లను ధరించడం లేదు. రోహిత్ శర్మ, సంజూ శాంసన్‌లు తమ జెర్సీ నంబర్లను మార్చుకుని అంతర్జాతీయ క్రికెట్‌లో మెరిశారు.

రోహిత్ శర్మ, సంజూ శాంసన్‌ల జెర్సీ నంబర్లలో ఒకే పద్ధతిని అనుసరిస్తున్నారు. వీరిద్దరి జెర్సీలు 9వ సంఖ్యను ఉమ్మడిగా కలిగి ఉన్నారు. 9 వ నంబర్ తో రోహిత్ శర్మ, సంజూ శాంసన్‌ల కెరీర్‌లు మారిపోయాయి.రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసినప్పుడు, అతను 77 నంబర్ జెర్సీలో ఆడాడు. అయితే అప్పట్లో అతని కెరీర్ సరిగా కొనసాగలేదు. తర్వాత తన జెర్సీ నంబర్‌ను 45కి మార్చుకున్నాడు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే 5 మరియు 4 కలిపితే 9 వస్తుంది. నెం.9 రోహిత్ కెరీర్‌ని పూర్తిగా మార్చేసింది.

రోహిత్ శర్మ నాయకత్వంలో టీమ్ ఇండియా %×జజ౨%20 ప్రపంచకప్‌లో ఛాంపియన్‌గా అవతరించింది. జెర్సీ నంబర్ మార్చిన తర్వాత అతని కెరీర్ కొత్త మలుపు తిరిగింది. టెస్టు, వన్డే, టీ20 క్రికెట్‌లో రాణించాడు. సంజూ శాంసన్ భారత జట్టు కోసం అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసినప్పుడు, అతని జెర్సీ నంబర్ 14. ఇప్పుడు అతను జెర్సీ నంబర్ 9 ధరించి టిమిండియాకు ఆడుతున్నాడు. 9వ నంబర్ రాకతో అతని కెరీర్ కొత్త పుంతలు తొక్కుతోంది. బంగ్లాదేశ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్ చివరి మ్యాచ్‌లో సంజూ శాంసన్ సెంచరీ సాధించాడు. దక్షిణాఫ్రికా పర్యటనలో నాలుగు మ్యాచ్‌ల్లో రెండు సెంచరీలు సాధించి సరికొత్త రికార్డు సృష్టించాడు. ఒక సంవత్సరంలో మూడు టీ20 సెంచరీలు సాధించిన ప్రపంచంలోనే తొలి బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు.

**Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..**

NH paper 20-11-24 (4).pmd 4 11/19/2024, 10:36 PM